వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 124
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
ఫిబ్రవరి 05, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## ఘనంగా 75 వ జన్మదిన వేడుకలు




విద్యుత్ సంస్థలో సుదీర్ఘ కాలం పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన గడ్డం లక్ష్మీనారాయణ 75 వ జన్మదిన వేడుకలు బుధవారం వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ వేడుకల్లో బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వివరాలు 2లో..





# లంచావతారులు

హనుమకొండ జిల్లా కమలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో లంచావతారులు రాజ్యమేలుతున్నారు. మండలంలోని ఓ గ్రామ రైతు దగ్గర లంచం తీసుకుంటూ గత ఎమ్మార్వో మాధవి ఏసీబీకి చిక్కి ఏడాది గడవక ముందే అదే దారిలో తర్వాత వచ్చిన వారు పయనించడం ఆందోళనకు గురి చేస్తోంది. కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి కాలనీలో గత నలభై సంవత్సరాల క్రితమే గృహాలను నిర్మించుకొని జీవనం సాగిస్తున్న నివేశన స్థలాన్ని వ్యవసాయ భూమిగా మార్చి మాజీ సర్పంచ్ పేరిట పట్టా చేసి పాస్ బుక్ జారీ చేయడం వివాదాస్పదంగా మారింది. సర్వే నెంబర్ 287/ఎ/2, 287/ఇ/2, 286/సి/2 లోని రెండు ఎకరాల ఆరు గుంటల భూమి పట్టా చేయడంపై స్థానికులు మండిపడుతున్నారు. అవినీతి అధికారులకు వ్యతిరేకంగా ఇక్కడే నివాసముంటున్న 40 కుటుంబాలు రోడ్డెక్కాయి. మా ఇండ్లను కాపాడాలంటూ నినదిస్తున్నారు. అవినీతి అధికారుల ధనదాహం తీరదా అంటూ ప్రశ్నిస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఇప్పటికే పోలీసులను ఆశ్రయించిన స్థానికులు అవసరమైతే కలెక్టర్, సీపీలకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధపడుతున్నారు.

–వరంగల్ వాయిస్, కమలాపూర్

- కమలాపూర్ తహసిల్ కార్యాలయంలో ఇష్టారాజ్యం
- చక్రం తిప్పిన మాజీ సర్పంచ్
- నివేశన స్థలాల్లో రాజకీయ ప్రమేయం
- పట్టా భూమిగా మార్చి పాస్ బుక్ జారీ
- ఆందోళన చేపట్టిన గృహ యజమానులు
- పోలీసులకు ఫిర్యాదు






8లో..

## తమిళ్ అమ్మడి తైతక్కలు..!

### మతితప్పి రైలులో హల్చల్..!!



- లాప్ టాప్ కిందేసి విచిత్ర విన్యాసాలు
- బోగీ ల్లోని ప్రయాణికుల గుండెల్లో రైళ్లు
- రైల్వే టికెట్ కలెక్టర్ పై దాడి
- అదుపునకు ఖాకీల విఫలయత్నం..
- పరుగెత్తే గాడీలో కళ్లకు కట్టే సినిమాటిక్ సీన్
- ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ లో జరిగిన యధార్థ ఘటన



2లో..

## మెదడుకు శిక్షణ ఇవ్వండి

- కొత్త ఆలోచనలను పొందండి
- అదే అంకుర సంస్థల స్థాపనకు తొలిమెట్టు
- కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి

8లో..



## సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది

- మాదిగ ఉపకులాల కల సాకారమైంది
- అసమానతలను సరి చేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశం
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

అమృతమూర్తికి ఆశ్రునివాళి



కీ॥శే॥ శ్రీమతి నాతి సుభద్ర గారు
జననం : 14-05-1943 మరణం : 28-01-2025

తేదీ : 28-01-2025 మంగళవారం రోజున
శ్రీమతి నాతి సుభద్ర గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.

తేదీ : 6-2-2025 గురువారం రోజున మ.12-30 ని. లకు
దశ దినకర్మ మా స్వగృహమునందు జరుపబడును, కావున తామెల్లరూ విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవి చేయుచున్నాము

ఇట్లు
భర్త : మల్లికార్జున రావు
కొడుకులు, కోడళ్లు : శరత్ & ప్రతిభ, రవి చందర్ & సుషుమ్న
కూతుర్లు, అల్లుళ్లు : రాధిక & సమ్మయ్య, సుజన & అరుల్ జ్యోతి
మనమలు, మనుమరాళ్లు : పూజిత-విశ్వనాథ్, సాహిత్య-సచిన్, అమేయ, ఆర్యణి, సంఘమిత్ర, ఊర్జ, అమర్త్య & అక్షయ
మరియు బంధు మిత్రులు

కార్యస్థలం
11-24-85, శాతవాహన పురి
కె.ఆర్.గార్డెన్స్ వెనకాల, దేశాయ్ పేట రోడ్,
వరంగల్ - 506002

# లంచావతారులు



- కమలాపూర్ తహసిల్ కార్యాలయంలో ఇష్టారాజ్యం
- చక్రం తిప్పిన మాజీ సర్పంచ్
- నివేశన స్థలాల్లో రాజకీయ ప్రమేయం
- పట్టా భూమిగా మార్చి పాస్ బుక్ జారీ
- ఆందోళన చేపట్టిన గృహ యజమానులు
- పోలీసులకు ఫిర్యాదు

**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ రెవెన్యూ కార్యాలయంలో లంచాల దందా కొనసాగుతూనే ఉంది. ఏడాది క్రితం ఏసీబీకి చిక్కిన తహసీల్దార్ అవినీతి మరకలను స్థానికులు మరిచిపోకముందే మామూళ్లకు అలవాటు పడిన ఆఫీసర్లు నివేశన స్థలాలను వ్యవసాయ భూములుగా చూపుతూ పట్టా చేస్తూ తమ చేతి వాటాన్ని ప్రదర్శించడం వివాదాస్పదంగా మారింది. దీంతో స్థానిక గృహ యజమానులు ఎదురు తిరగడంతో అవినీతి అధికారుల బండారం బయటపడింది. ఇళ్ల స్థలాల భూమిని, గ్రామ కంఠంలో ఉన్న భూములను రెవెన్యూ ఆఫీసర్లు రిజిస్ట్రేషన్ చేయకూడదన్న నిబంధనను తుంగలో తొక్కి రాజకీయ ఒత్తిళ్లతో మాజీ ఉప సర్పంచ్ పేరుపై పట్టా చేయడాన్ని స్థానికులు బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారు.

**40 కుటుంబాలు..**

కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో 6,7,8 వార్డుల్లో 40 కుటుంబాలు గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాయి. వీరంతా కొద్ది సంవత్సరాల క్రితం భూములు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్నారు. అయితే వీరికి ఎలాంటి డాక్యుమెంట్లు లేకపోవడమే వీరి కొంప ముంచింది. సంతోషంగా జీవిస్తున్న వీరి కుంటుంబాల్లో ఓ రాజకీయ నాయకుడు చిచ్చు పెట్టాడు. తన పలుకు బడిని ఉపయోగించి వీరు నివాసముంటున్న భూముల్లో పాగా వేసేందుకు కుట్రలు పన్నుతున్నారు.

**మూడు సర్వే నెంబర్లు..**

శ్రీరాములపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 287/ఎ/2, 287/ఇ/2, 286/సి/2 లోని రెండు ఎకరాల ఆరు గుంటల భూమి తనదే అంటూ మాజీ సర్పంచ్ తెర మీదికి రావడం వివాదాస్పదంగా మారింది. కమలాపూర్ తహసీల్దార్ కార్యాలయంలోని ఆఫీసర్లతో మూలాఖత్తై నిబంధనలకు విరుద్ధంగా ఇళ్ల స్థలాలు ఉన్న భూమిని పట్టా చేసుకొని పాస్ బుక్ సంపాదించడంపై స్థానికులు మండిపడుతున్నారు. వాస్తవంగా ఇళ్ల స్థలాల భూమిని గాని, గ్రామ కంఠంలో ఉన్న భూములను గాని రెవెన్యూ ఆఫీసర్లు రిజిస్ట్రేషన్ చేయకూడదన్న నిబంధనను తుంగలో తొక్కిన అధికారులు అప్పనంగా మూడు సర్వే నంబర్లలో రెండు ఎకరాల ఆరు గుంటల భూమిని మాజీ సర్పంచ్ కు పట్టా పాస్ బుక్ జారీ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

**స్థానికుల నిరసన..**

ఈ విషయం కాస్త స్థానిక కాలనీవాసులకు తెలియడంతో వారు ఒక్కసారిగా ఖంగు తిన్నారు. అందరూ కలిసికట్టుగా కమలాపూర్ తాసిల్దార్ ను కలిసి నిలదీశారు. నివేశన స్థలాన్ని వ్యవసాయ భూమిగా ఎలా పట్టా చేస్తారంటూ ప్రశ్నించారు. ఆయన నుంచి నిర్లక్ష్యంగా సమాధానం రావడంతో ఆగ్రహించిన గృహయజమానులు రెవెన్యూ సిబ్బందికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.

**పోలీసులకు ఫిర్యాదు..**


దీన్ని సీరియస్ గా తీసుకున్న చిలువేరు మహేందర్ అక్రమంగా పట్టా చేసిన సంబంధిత అధికారితోపాటు మాజీ సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇండ్ల స్థలాల భూమిని పట్టా పాస్ బుక్ జారీ చేసిన రెవెన్యూ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవడంతోపాటు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పట్టా పాస్ బుక్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కాలనీలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మా భూములు మాకు ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. అవినీతి అధికారులపై జిల్లా కలెక్టర్, వరంగల్ సీపీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.











# మెదడుకు శిక్షణ ఇవ్వండి

- కొత్త ఆలోచనలను పొందండి
- అదే అంకుర సంస్థల స్థాపనకు తొలిమెట్టు
- కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి

**వరంగల్ వాయిస్, కేయూ :** 'మీ మెదడుకు శిక్షణ ఇవ్వండి.. కొత్త ఆలోచనలను పొందండి.. అదే అంకుర సంస్థల స్థాపనకు తొలిమెట్టు' అవుతుందని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రుసా నోడల్ ఆఫీసర్ ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి అధ్యక్షతన, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో బుధవారం ఉదయం హైదరాబాద్ టీ హబ్ ప్రతినిధులతో ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ సమావేశానికి ఆచార్య ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సబ్జెక్టుతో ఇతర ఎక్స్ పోజర్ అవసరం అన్నారు. ఉద్యోగం ఒక్కటే కాదు ఉద్యోగ కల్పన లక్ష్యం కావాలి అన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి కోసం ప్రణాళికలు ఉన్నాయని గుర్తుచేశారు. ఆ దిశగా కే.హబ్ లో ఏర్పాట్లు ఉంటాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామ్ చంద్రం మాట్లాడుతూ విద్యార్థి విజయం కేవలం తరగతి గది చదువులతో సరిపోదన్నారు. చుట్టూ ఉన్న మార్కెట్, ఇండస్ట్రీ పోకడలను గమనించి ముందుకు సాగాలన్నారు. టి హబ్ ప్రతినిధులు త్రివిక్రమ్, సాయి అభినయ్, స్వరూప నైపుణ్య అభివృద్ధి, నూతన ఆవిష్కరణల అభివృద్ధి, అంకుర సంస్థల స్థాపన దిశగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేసారు. విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్, డాక్టర్ కె.భిక్షాలు, డాక్టర్ ఎన్.రమణతో పాటు ఫార్మసీ, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యం

- దేశ స్థితిగతిని మార్చే బడ్జెట్
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
- ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారంటూ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గంట రవికూమర్ మాట్లాడుతూ బడ్జెట్ లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్ మెంట్ లకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ మినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, గడల కుమార్, మాచర్ల దీన్ దయాల్, జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్, టేకుమట్ల రేణుక, జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, కార్యాలయ సెక్రటరీ పెద్ది నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పొలెపాకమార్టిన్ లూథర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు భరత్ వీర్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, తాళ్లపల్లి అర్జున్ గౌడ్, విప్ప సుధాకర్, సీత నాగరాజు, బోరిగం నాగరాజు, మహిళ నాయకురాలు బండి సుజాత, స్వర్ణజ, మార్త ఉషారాణి, జిల్లా, మండల పదాధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**పోచమ్మమైదాన్ లో..**

దేశాయిపేట మండలం అధ్యక్షులు విప్ప సుధాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండా ప్రభాకర్ గుప్తా ఆధ్వర్యంలో నగరంలోని 12,13,22,23 డివిజన్లకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. పోచమ్మమైదాన్ లోని రాణి రుద్రమదేవి సాక్షిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొకే వెంకటేష్, బైరిశాం, ఎం.వెంకటేశ్వర్లు, పెద్ది నవీన్, గాదె రవీందర్, జిల్లా పాదాధికారులు, డివిజన్ అధ్యక్షులు, తోట సురేష్, జన్ను సుబ్రహ్మణ్యం, శ్రీనాద్, కె.మల్లికార్జున్, వినయ్, మహేందర్ సింగ్, బీకే రాజు, నరేందర్, సృజన్, సంగీత్, రామకృష్ణ, రవీందర్, తారాబాయి, జి.సదానందం, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ను రెండో రాజధానిగా శాసనసభలో తీర్మానం చేయాలి

- నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి



**వరంగల్ వాయిస్, శివనగర్ :** వరంగల్ ను తెలంగాణ రాష్ట్రానికి రెండో రాజధానిగా చేయాలని శాసనసభలో తీర్మాణం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. వరంగల్ లోని శివనగర్ సీపీఐ కార్యాలయం తమ్మెర భవన్ లో తాళ్లపెల్లి రహేలా అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వరంగల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, వరంగల్ ను తెలంగాణ రాష్ట్రానికి రెండో రాజధానిగా చేసేందుకు శాసనసభలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీల విషయం ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనుకకు అన్న రీతిలో అమలవుతున్నాయన్నారు. తక్షణం అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందించాలని, పంటల బీమా పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పింఛన్ల పెంపు లాంటి హామీల అమలుకు తక్షణం పూనుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, హామీల అమలు ఇలానే కొనసాగిస్తే ప్రజల్లో వ్యతిరేకత వచ్చే పరిస్థితి ఉన్నదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు హామీ సక్రమంగా కొనసాగుతున్నదని హర్షం వ్యక్తం చేశారు. అయితే ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంచుతూ చేసిన హామీ, ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్న నేపథ్యంలో ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ.500 లకు గ్యాస్ సిలిండర్ హామీలు కొంతవరకు అమలవుతున్నా, పేదలందరికీ రేషన్ కార్డులు లేకపోవడం, పలు సాంకేతిక కారణాల నేపథ్యంలో ఈ హామీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కే బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు బుస్సా రవీందర్, గన్నారపు రమేష్, అక్కపల్లి రమేష్, గుంపెల్లి మునిశ్వరుడు, గుండె బద్రి, సంగి ఎలేందర్, ఓర్సు రాజు, ఎండీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులు రాస్తారోకో



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జీవనోపాధి పొందుతున్న పంటపొలాల్లో నుంచి వెళ్తున్న వలిగొండ భద్రాచలం జాతీయ రహదారి అలైన్ మెంట్ మార్చాలంటూ సర్వే అధికారులను అడ్డుకొని రహదారిపై భూ నిర్వాసిత గిరిజన రైతులు రాస్తారోకో నిర్వహించిన సంఘటన జిల్లా కేంద్రంలోని సాలార్ తండాలో చోటు చేసుకుంది. గిరిజన రైతులు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతీయ రహదారి నిర్మాణానికి రెవిన్యూ అధికారులు పోలీసు బలగాలతో సర్వే చేసేందుకు సాలార్ తండాకు రాగా విషయం తెలుసుకున్న గిరిజన రైతులు అక్కడికి చేరుకొని బలవంతంగా మా భూములు లాక్కోవద్దంటూ సర్వేను అడ్డుకొని రహదారిపై రాస్తారోకోతో ఆందోళన చేపట్టారు. దీంతో రహదారి పై ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి రాకపోకలు స్తంభించాయి. మూడు గంటల పాటు సర్వే నిర్వహించే అధికారులు వేచిచూశారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన రైతులు మాట్లాడుతూ తమ జీవనాధారమైన భూములను బలవంతంగా ప్రభుత్వం గుంజుకుంటుందని ఆరోపించారు. మా భూములను వదులుకునే ప్రసక్తి లేదని, గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం జాతీయ రహదారి నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఉన్న అధికారులు స్పందించి ఈ జాతీయ రహదారి అలైన్ మెంట్ మార్చాలని గిరిజన రైతులు కోరారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండల కేంద్రంలో పోచమ్మ సెంటర్ వద్ద బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు పన్ను రద్దు చేసిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు హాజరై బీజేపీ నాయకులతో కలిసి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, బీజేవైఎం అధికార ప్రతినిధి ఊగ సాయికృష్ణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు, మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి, ఆచార్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ టీంగిలికారి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ భయ్యా రామరాజు, మండల కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బూత్ అధ్యక్షులు పోగుల యాదగిరి, బోరిగం వీరన్న, ఎస్ డీ. సర్దార్, పిట్టల స్వామి, కుక్కల కుమారస్వామి, భయ్యా శ్రీనివాస్, కుక్కమూడి కిరణ్, లకిడే నాగరాజు, బత్తిని వీరస్వామి, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బండి శ్రావణ్ కుమార్, వజ్ర రవికుమార్, బలభద్ర సాయిరాం, గుండెబోయిన మధు, కుక్కల సదానందం, గుండబోయిన రఘుపతి, భయ్యా మాలగం, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరేపల్లి గ్రామ శివారు ప్రధాన రహదారి పక్కన గల పాడుబడ్డ వ్యవసాయ బావిలో ఒక మగ వ్యక్తి మృతదేహం పడి ఉందని మునిసిపల్ జవాన్ హరీష్ ఫిర్యాదు మీకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎనుమాముల ఇన్స్పెక్టర్ ఏ. రాఘవేందర్ తెలిపారు. మృతుడు చనిపోయి దాదాపు 15 రోజులు పైగా అవుతుందని, మొహం గుర్తు పట్టలేని స్థితిలో ఉందని, మృతుడి ఒంటిపై నల్ల రంగు ప్యాంట్, ఆకుపచ్చ రంగుపై పసుపు రంగు అడ్డ గీతల టీ షర్ట్ ధరించి సుమారు 50 నుంచి 55 సంవత్సరాలు ఉండవచ్చని తెలిపారు. ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తు పడితే సీఐ ఎనుమాముల 88126 85120, ఎస్సై ఎనుమాముల 87126 85288 లకు తెలియజేయాలని కోరారు.

# స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు పెంచి ఎన్నికలు జరపాలి

## తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** శాసనసభలో కులగణన నివేదికను ఆమోదించడంతో పాటు దేశ జన గణనలో కులగణన జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ శాసనసభ తీర్మానాలు ఆమోదించడం స్వాగతిస్తున్నట్లు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు తెలిపారు. బీసీ సంఘాలు సుదీర్ఘకారంగా చేసిన పోరాటాలకు ఇది విజయ న్నారు. కుల గణన సందర్భంగా మిస్సైన వారి వివరాలను సేకరించి బీసీల జనాభా సరి చేసి అనుమానాలను నివృత్తి చేయాల్సిందన్నారు. శాసనసభ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించి చేతులు దులుపుకుంటే మాత్రం బీసీలకు ఒరిగే ప్రయోజనం ఏమి ఉండదన్నారు. బీసీ జనాభా 56.33 శాతం ప్రకారంగా నైనా స్థానిక సంస్థలలో రిజర్వేషన్ పెంచి ఎన్నికలు నిర్వహించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ కుల గణనచేయడం ఇష్టం లేకనే దేశంలో జనగణనకు పూనుకోవడం లేదన్నారు. 14 సంవత్సరాల క్రితం జన గణన జరిగిందని, 2021లో జరగాల్సి ఉండగా మోడీ ప్రభుత్వం అనేక కుంటి సాకులతో వాయిదా వేస్తున్నదన్నారు. దేశవ్యాప్తంగా జన గణన చేపడితే రూ.8700 కోట్ల వరకు ఖర్చు అవుతుందని తెలిసినా ఈ సంవత్సరం బడ్జెట్ లో కేవలం రూ.574 కోట్లు మాత్రమే కేటాయించడం వలన దేశ జనగణన జరిపే పరిస్థితి లేనట్టు తెలుస్తున్నదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరమే దేశ జన గణనతో పాటు కులగణన జరపాలని లేనిచో బీసీల ఆగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని వెంకట్రాములు హెచ్చరించారు.

# బీసీలకు 56 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలో జనగణనతో పాటు కులగణన చేయడం ద్వారా మొత్తం జనాభాలో బీసీ సమాజం 56 శాతం ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, వెంటనే విద్యా, ఉద్యోగ, చట్టసభలలో, స్థానిక సంస్థలలో బీసీలకు 56 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని, లేకుంటే బీసీ ఉద్యమం తీవ్రతరం చేస్తామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన బీసీల ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో సైతం యుద్ధ ప్రాతిపదికన జన గణనతో పాటు కుల గణన చేపట్టి బీసీల జనాభాను తేల్చి ఆ మేరకు రాజకీయ రంగంలో, సంపదలో విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాలలో భాగస్వామ్యం కల్పించాలన్నారు. అలాగే, బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలలో, స్థానిక సంస్థలలో, నామినేటెడ్ పోస్టులలో 56 శాతం వెనుకబడిన తరగతులకు కేటాయించాలని పాలకులను డిమాండ్ చేశారు. చేతివృత్తుల వారుగా, శ్రామిక కులాలుగా దేశ సంపదను సృష్టిస్తున్న బ్యాక్ బోన్, బెస్ట్ క్లాస్, బ్యాక్ వర్డ్ క్లాస్ మాత్రమేనని తెలుపుతూ సంపద సృష్టికర్తలైన బహుజన శ్రామిక శక్తిని దోచుకునే పెట్టుబడిదారీ వ్యవస్థకు గోరి కట్టి అడుక్కునే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీ సమాజం పరిణామక్రమం చెందుతుందన్నదన్నారు. బీసీ సంక్షేమం కోసం బడ్జెట్ లో 2 లక్షల కోట్లు కేటాయించాలని, సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందించాలని, బీసీ బంధు ఏర్పాటు చేసి 20 లక్షలు ఇవ్వాలని బీసీ భవనాలు అన్ని జిల్లాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బత్తిని సదానందం, ఉపాధ్యక్షులు గుంటి రాజేందర్, బీకేఎంయూ గౌరవ అధ్యక్షులు ఏదునూరి వెంకట్రాజం, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, దొమ్మాటి ప్రవీణ్ కుమార్, మోడెం రాజేందర్, నాంపల్లి లక్ష్మయ్య, నేదునూరి శ్రీనివాస్, నేదునూరి చేరాలు, ఎండీ అంకుశావలి, నేదునూరి రామ్ చందర్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ వాయిస్, చిల్పూర్ :** మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ఉన్న హై స్కూల్ లో 2004-005 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం మల్కాపూర్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో కలుసుకొని ఆనందాన్ని పంచుకున్నారు. పదవ తరగతి 20 ఏళ్ల క్రితం పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం దాదాపు 100 మంది పూర్వ విద్యార్థులు కలుసుకోవడం, ఉపాధ్యాయులను సన్మానించడం సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వోత్తమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరి శంకర్, మోహన్, సుధాకర్ రెడ్డి, శాంతా మణి టీచర్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు నూతన శకం

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఆసెంబ్లీ వేదికగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణనపై చట్ట బద్ధత కల్పిస్తూ, ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలియజేయడం పట్ల బుధవారం హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వాహించారు. ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షిరాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఫిబ్రవరి 4 తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మల్లు రవి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం నిన్న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారని తెలిపారు. కొన్ని పార్టీల నాయకులు అభివృద్ధిని, సంక్షేమాన్ని ఆమోదించకున్నా కానీ, ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని కూడా స్వాగతించక పోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ ఈవీ శ్రీనివాస్ రావు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, ఆర్ టీఏ మెంబర్ పల్లకొండ సతీష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాండ్ల రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే బలహీన వర్గాలకు న్యాయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. బుధవారం పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో బడుగు బలహీన వర్గాలకు నూతన శకం ప్రారంభమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చట్టబద్ధత కల్పించి రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొల్పిందని తెలిపారు. కొందరు రాజకీయ ఉనికి పోతుందనే తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ కూడా న్యాయం చేయలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్హల్ రావు, మాజీ జడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, మండల సమన్వయ కమిటీ సభ్యులు గోల్కొండ సదానందం, పాడి ప్రతాప్ రెడ్డి, పర్నేం మల్లారెడ్డి, రవీందర్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ పల్లె దవాఖాన డాక్టర్ అసోసియేషన్-2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య బుధవారం ఆవిష్కరించారు. తెలంగాణలోని పల్లె దవాఖాన డాక్టర్స్ సమస్యలను పరిష్కరించాలని, డాక్టర్ల సేవలను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అరుణ్ కుమార్, సెక్రటరీ నవీన్ కుమార్, రాష్ట్ర మహిళా రిప్రజెంటేటివ్ డా.విజయ, డా.జోష్ణ, డా.నిఖిల్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

## ▪ కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, పరకాల :** దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ కులాల చిరకాల వాంఛ అయిన వర్గీకరణ ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ చరిత్రలోనే మొదటి సీఎం అని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కులగనన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి, బీసీ జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా పరకాల పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సామాజికంగా, రాజకీయంగా తెలంగాణలోని బీసీల వెనుకబాటుతనాన్ని గుర్తించి సమగ్ర సర్వే జరిపి, చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న గొప్ప సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కులాలు వర్గీకరణ కోసం ఎదురుచూస్తున్న సందర్భంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వెలువడిన గంటలోనే స్పందించి ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఎస్సీ వర్గీకరణ తో వారి కుటుంబాలలో వెలుగులు నింపిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో, మాజీ కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, చిన్నాల గోనాథ్, ఎక్స్ ఎంపీపీ ఉంటే రామ్మూర్తి, మెరుగు శ్రీశైలం, మడికొండ శీను, అబ్బ శ్రీనివాస్, ఒంటరి శ్రావణ్, పోరండ్ల వేణు, రఘునారాయణ, రఘుపతి గౌడ్, సదన నందన్ గౌడ్, పసుల రమేష్, అనిల్, ఏకరాజు, దారణ వేణుగోపాల్, పసుల విజయ, లక్కం వసంత, బొమ్మగంటి చంద్రమౌళి, అలేటి రాజు, ఎండీ జాఫర్, లాడే శ్రీకాంత్, మచ్చ సుమన్, జెమిని, గడ్డం శివ, చంద్రమౌళి, రమేష్, మొగిలి, రమేష్, శీను, మల్లేష్, చందు, ఆది, తాజ్ బాబా పాల్గొన్నారు.

# 20న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ఈ నెల 20న హైదరాబాదులో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్రా యాకన్న, సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న సంయుక్తంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. హామీల పరిష్కారానికై 20న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ ఇండ్లు, లక్ష ఉద్యోగాలు, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా పెంపు, ఆసరా పెన్షన్ల పెంపు తదితర అనేక హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కాబట్టి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఊడుగుల పెద్ద లింగన్న, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు గొడిశాల మనోజ్, నాయకులు సంతోష్, సురేష్, రాజేష్, వెంటేష్ పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ భవన నిర్మాణ పనుల పరిశీలన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణ పరిధిలో ఉన్న మెడికల్ కాలేజి భవన నిర్మాణ పనులను బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణం జరుగుతున్న బ్లాకులను పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా భవన నిర్మాణ పనులను నాణ్యంగా, వేగంగా పూర్తి చేయాలని, సంబంధిత ఇంజినీరింగ్ సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం నిర్వహించబడుచున్న కాలేజీ వసతి గృహంలో వైద్య విద్యార్థులకు తాగునీరు సరఫరా, విద్యుత్ సదుపాయం, తదితర సౌకర్యాలు కల్పిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు. సాధ్యమైనంత త్వరగా భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, సంబంధిత ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కారు బైక్ ఢీ ఒకరి మృతి



**వరంగల్ వాయిస్, జనగామ :** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి-నీర్మాల గ్రామాల మధ్య బైక్, కారు ఎదురెదురుగా వచ్చి ఢీకొన్నాయి. ఈ ఘటనలో సింగరాజు పల్లి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు తాళ్లపల్లి ఉదయ్ అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి ఎస్సై సృజన్ కుమార్ చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ, బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

## ▪ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ‘ కాంగ్రెస్ ప్రభుత్వం నిన్నటి రోజు రెండు చారిత్రాత్మక చట్టాలైన బీసీ కులాలను, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఎస్సీ, బీసీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజే శారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ 1931లో జరిగిన కుల గణనను తిరిగి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే పూర్తి చేసిందన్నారు. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణపై అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అన్ని రాష్ట్రాల కన్నా ముందుగా చట్టబద్ధత కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ చైర్ న్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి మాజీ సర్పంచ్ సామ్యూల్, ఏసీఎస్ డైరెక్టర్ రేవూరి జైపాల్ రెడ్డి, భయ్యా కుమారస్వామి (మెంబర్), భయ్యా తిరుపతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనువుల సందీప్, వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

- తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జి రెహమాన్
- ఏఐఎస్ఎఫ్ కేయూ నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రాబోయే బడ్జెట్ లో విద్యారంగ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం నిధులను కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జి రెహమాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని జాఫర్ నిజామోద్దీన్ హాల్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని రెహమాన్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి సరైన నిధులు లేక ప్రాథమిక పాఠశాల నుంచి యూనివర్సిటీల వరకు విద్య కుంటుపడుతోందని తెలిపారు. యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ రిక్రూట్ మెంట్ లేక పాఠాలు, పరిశోధనలు ఆగిపోతున్నాయన్నారు. ప్రొఫెసర్ల రిటైర్ మెంట్ వయసు పెంచినా, రిక్రూట్ మెంట్ చేయకపోతే భవిష్యత్తులో యూనివర్సిటీల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని రెహమాన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి, గాడిన పెట్టాల్సిన బాధ్యత నూతన వీసీ, రిజిస్ట్రార్ లపై ఉందన్నారు. యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. రానున్న బడ్జెట్లో కాకతీయ యూనివర్సిటీకి వెయ్యి కోట్లు కేటాయించాలని సంతోష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాకతీయ యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ నూతన కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా కొమ్ము సాయి క్రిష్ణ (పొలిటికల్ సైన్స్), కో కన్వీనర్లుగా వి.నితిన్ (ఎంటీఎం), బి.అవినాష్ (పొలిటికల్ సైన్స్). కమిటీ సభ్యులుగా బి.రాజ్ కుమార్ (హిస్టరీ), ఎం.శ్రీకాంత్ (ఎంకామ్), కె.వంశీ(హిస్టరీ), జి.సందీప్ (ఎంబీఏ), ఎస్.పవన్ కళ్యాణ్(ఎంకామ్)లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి ప్రణీత్ గౌడ్, ఉపాధ్యక్షులు కుక్కల కుమార్, సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, శ్రీపతి వినయ్, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి స్వప్నకు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు జరగాలని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ ఛాన్సలర్ డా. సీహెచ్.వి.పురుషోత్తంరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం వేమిరెడ్డి స్వప్న "డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ అనలిటికల్ మెథడ్స్ ఫర్ సెలెక్టెడ్ కెమికల్ ఎంటిటీస్ అండ్ థేయిర్ దోసేజ్ ఫామ్స్ బై యూసింగ్ క్రొమటోగ్రఫిక్ టూల్స్" "అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను చైతన్య (డీమ్డ్ టు బి యూనివర్సిటీ), హిమాయత్ నగర్, మొయినాబాద్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నుంచి ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ లో పీహెచ్ డీపట్టా పొందారు. చైతన్య (డీమ్డ్ టుబి యూనివర్శిటీ), గండిపేట హిమాయత్ నగర్, మొయినాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా, హైదరాబాదులోని ఫార్మసీ విభాగం ఆచార్య కుమారస్వామి గాండ్ల మార్గదర్శకత్వంలో ఆమె తన పరిశోధనను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్.సాత్విక రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఈ.విక్రమ్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ జి.ఆచార్య దామోదర్, ఆచార్య కె. వీరవెంకటయ్య, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ), రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ డీన్, ప్రొ.క్రిస్టోఫర్ రూబెన్, రిజిస్ట్రార్, ఆచార్య ఎం.రవీందర్, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్, ఆచార్య ఎం.జగదీశ్వర్, ఫార్మసీ డీన్, ఆచార్య పి.శంకరయ్య, డీన్, అడ్మినిస్ట్రేషన్, ఆచార్య. ఎ.రాజు, బోధన, బోధనేతర సిబ్బంది, సహ-పరిశోధకులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ జి. రాంబాబు వేమిరెడ్డి స్వప్నను అభినందించారు.

# పక్కా ప్రణాళికతో జాతీయ నులి పురుగు దినోత్సవం

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం , (నట్టల నివారణ )10-02-2025, పురస్కరించుకొని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో బుధవారం జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆరు నెలలకు ఒకసారి ప్రతి సంవత్సరం రెండుసార్లు ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయడం జరుగుతుందని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల వరకు సగం టాబ్లెట్ ని రెండు చెంచాల మధ్య సగం మాత్ర పొడి చేసి కొద్దిగా నీరు కలిపి ఇవ్వాలని, రెండు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు పూర్తిగా ఆల్బెండజోలు మాత్ర పొడి చేసి కొద్దిగా నీరు కలిపి ఇవ్వాలని, మూడు నుంచి 19 సంవత్సరాలలో పిల్లలకు ఆల్బెండజోల్ టాబ్లెట్ మొత్తం నమలి మింగే లాగా చూడాలని, అన్ని లైన్ డిపార్ట్ మెంట్స్ అన్నీ కూడా సహాయ సహకారాలతో ఈ ప్రోగ్రాం విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్, డీఈఓ రవీందర్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ డాక్టర్ ప్రమీల, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రభుత్వ హాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ నాగేశ్వరరావు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, బీఎండబ్ల్యూఓ శ్రీనివాసరావు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, శ్రీరాములు, డీపీఓ హరిప్రసాద్, డీడబ్ల్యూఓ ధనమ్మ, కేవీ రాజు, హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ఈవో రామకృష్ణ, డీవీఎల్ఎం రవి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొండపర్తి గ్రామ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**వరంగల్ వాయిస్, ములుగు :** గవర్నర్ దత్తత తీసుకున్న గిరిజన గ్రామమైన కొండపర్తి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, ప్రైవేట్ సెక్రటరీ పవన్ సింగ్ లతో కలిసి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామాన్నిసందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్ అంగన్వాడీ భవనాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, వాటర్ సప్లై తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలో 79 బీపీఎల్ గృహాలు ఉన్నాయని, 370 మంది జనాభా జీవనోపాధి మెరుగుపర్చుటకు వ్యయసాయం చేసుకొనుటకు 10 ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక బోర్ వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో ఓఎస్డీ మల్లారెడ్డిని తొలగించాలి



**వరంగల్ వాయిస్, కేయూ క్యాంపస్ :** కేయూలో ఓఎస్డీ పోస్టును తక్షణమే రద్దు చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్ డిమాండ్ చేశారు. కేయూలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓఎస్డీగా బాధ్యతలు చేపట్టిన మల్లారెడ్డి వెంటనే ఆయనకిచ్చిన ఆర్డర్ ను వెనక్కి తీసుకోవాలని, లేకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# శభాష్ కానిస్టేబుల్ అలీ



**వరంగల్ వాయిస్, క్రైం :** ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్న ముఠాల సమాచారం అందజేస్తూ నిందితులను పట్టుకోవడానికి సహకరిస్తున్న క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ మీర్ మహ్మద్ అలీకి తిరువనంతపురం, కొచ్చి, వికారాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రశంసా పత్రాలు పంపించారు. వీటిని కమిషనరేట్ లో సీపీ అంబర్ కిశోర్ ఝా బుధవారం అలీకి అందజేశారు. నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మీర్ మహ్మద్ అలీ జాతీయ స్థాయి క్రైమ్ విభాగానికి అనుబంధంగా ఉన్న వాట్సాప్ గ్రూప్ లో సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ గ్రూప్ లో ఉన్న అంతర్ రాష్ట్ర పోలీసులతో సంబంధాలు కొనసాగిస్తూ నేరం ఎక్కడా జరిగిన వెంటనే స్పందిస్తూ నేర పరిశోధనకు అవసరమైన సలహాలు అందించేవారు. ఇందులో భాగంగా ఇటీవల కొచ్చి ప్రాంతంలో దృష్టి మరల్చి బంగారం షాపుల్లో చోరీలకు పాల్పడిన ఘటన జరిగింది. ఈ పని మహారాష్ట్రకు చెందిన మహిళా ముఠాగా గుర్తించి కొచ్చి పోలీసులకు అలీ సమాచారం ఇచ్చారు. తిరువనంతపురం, వికారాబాద్ జరిగిన దొంగతనాల్లో నిందితులను గుర్తించి సంబంధించిన పోలీస్ అధికారులకు అలీ సమాచారం ఇవ్వడంతో పోలీసులు నిందితులను పట్టుకొని పెద్ద మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలీ సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను పట్టుకుని రిమాండ్ కు తరలించారు. దీంతో తిరువనంతపురం పోలీస్ కమిషనర్ కిరణ్ నారాయణ్, కొచ్చి పోలీస్ కమిషనర్ సుదర్శన్ తో పాటు వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, వరంగల్ క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ అలీని అభినందిస్తూ ప్రశంసా పత్రాలు పంపించారు. కాగా, అలీని మట్టెవాడ ఇన్ స్పెక్టర్ గోపి, వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# కేంద్ర బడ్జెట్ రైతు కార్మిక ప్రజా వ్యతిరేకం




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ రైతు కార్మిక ప్రజా వ్యతిరేకమైనదని, కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టే విధంగా కార్పొరేట్ శక్తులకు అనుకూల మైన బడ్జెట్ గా ఉందని వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కేఎం జాతీయ పిలుపులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలలో బుధవారం తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లు పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కేఎం జిల్లా కన్వీనర్ కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్షత వహించగా వక్తలుగా ఏఐకేయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ చిన్న చంద్రన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేక వీరన్న, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ననప పొమ్మయ్య, ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరికుంట్ల నాగయ్య, బీకేయూ జిల్లా కార్యదర్శి చింత కుంట్ల వెంకన్న, టీయూసీఐ జిల్లా కార్యదర్శి బిల్లా కంటి సూర్యం, ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్కే మదర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ బిల్లుల లో కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ రైతు కార్మిక ప్రజావ్యతిరేక బిల్లు గా తీసుకు వచ్చిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రైతు కార్మిక సంఘాల నాయకులు ఎస్.కె తాజ్ పాషా, ముంజంపల్లి వీరన్న, గునిగంటి రాజన్న, మైనం యాకయ్య, సమ్మెట రాజమౌళి, ఉమాగాని సత్యం, భాస్కర్ రెడ్డి, ఎస్కే బాబు, దుడ్డేల రామ్మూర్తి, చింత వెంకన్న, తోకల వెంకన్న, ఎండీ జబ్బర్, నూకల మురళి తదితరులు పాల్గొన్నారు.

# లక్షల డప్పులు-వేల గొంతుల ప్రదర్శన వాయిదా


## ▪ ఎంఎస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎస్సీల వర్గీకరణ అమలు చేయకుండా జాప్యం చేస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 7న హైదరాబాదులో జరగవలసిన లక్షల డప్పులు-వేల గొంతుల కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఎంఎస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ తెలిపారు. బుధవారం నక్కలగుట్ట హరిత హోటల్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల జనాభాలో అధిక భాగంలో ఉన్న మాదిగలకు కేటాయించిన రిజర్వేషన్ శాతాన్ని పెంచి 11 శాతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం మాలలకు లాభం అయ్యేలా వర్గీకరణ చేసిందని, దాన్ని వెంటనే సవరించి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీల ఏబీసీ గ్రూపుల రిజర్వేషన్ శాతాన్ని ఏ కేటగిరికి ఒక శాతం మాదిగ ఉపకులాలకు 11 శాతం సీ కేటగిరిలో ఉన్న మాల ఉపకులాలకు మూడు శాతం ఇవ్వాలని లేని పక్షంలో త్వరలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్షల డప్పులు-వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు సంఘీభావం తెలిపిన సమస్త సమాజానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 7న జరగవలసిన లక్షల డప్పులు-వేల గొంతుల మహా ప్రదర్శన తాత్కాలికంగా వాయిదా వేసినట్లు త్వరలో మా రిజర్వేషన్ శాతాన్ని 11కు పెంచే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం కోసం త్వరలో లక్షల డప్పులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన తేదీని మందకృష్ణ మాదిగ ప్రకటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నేత వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ జాతీయ మాజీ పోలీట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ, రాజారపు భిక్షపతి మాదిగ, తిప్పారపు మల్లేష్ మాదిగ, మంద స్వరాజ్ మాదిగ, జరిపోతుల సారంగపాణి మాదిగ, మంద వర్ధన్ మాదిగ పాల్గొన్నారు.

## ఘనంగా మోహన్ రావు పదవీ విరమణ

### సత్కరించిన రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎస్.ఆర్.ఆర్.తోటలో డీ.మోహన్ రావు పబ్లిక్ హెల్త్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ బుధవారం పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా (ఏఐటీయూసీ అనుబంధం) జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు పదవీ విరమణ అనివార్యమని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అంటేనే ప్రజల ఆరోగ్య జాగ్రత్తల గురించి శ్రద్ధ చూసుకోవడం ఉద్యోగుల ప్రత్యేకమైన పని అని అన్నారు. పదవీ విరమణ ప్రజ సేవకు అడ్డంకి కాదని, నా శక్తి మేర జీవితాంతం ప్రజాసేవలో ఉంటానని రిటైర్డ్ ఉద్యోగి మోహన్ రావు తెలియజేశారు. వైద్య సేవలో రాజ్యాంగ బద్ధంగా ఉద్యోగం చేయడం మావిధి అన్నారు. పదవీ విరమణ పొందుతూ 25 ఏళ్లు ఉద్యోగం చేసి ప్రజల మన్ననలు పొంది వైద్య ఆరోగ్యశాఖ నుంచి పదవీ విరమణ పొందడం నాకెంతో బాధ కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నూకల అంజి, వరంగల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గూడెపు ప్రభాకర్, రామ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ధాన్యం బోనస్ వెంటనే చెల్లించాలి



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు న్యాయం చేస్తామని చెప్పి ఇప్పటి వరకు వరి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు పూర్తిగా రైతు బోనస్ ఇవ్వపోవడం బాధాకరమని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరకేల కిషన్ రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు రుణమాఫీ అని చెప్పి రూ. 31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసేది ఉండగా కేవలం రూ. 21000 కోట్లు మాత్రమే చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే మిగిలిన రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ప్రభుత్వం చెప్పిన విధంగా రైతు భరోసా డబ్బులు పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## శామ్యూల్ ప్రవీణ్ కుమార్ కు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో పనిచేస్తున్న రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు యం. శామ్యూల్ ప్రవీణ్ కుమార్ కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ శ్యామ్యూల్ ప్రవీణ్ కుమార్ "చేంజింగ్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా –యు.యస్. రిలేషన్స్– ఏ కేస్ స్టడీ ఆఫ్ యూపీఏ గవర్నమెంట్ టెన్యూర్ (2004 – 2014)" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి.సమ్మలాల్ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు

## పొలిటికల్ సైన్స్ విభాగంలో మల్లేశంకు..



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్స్ విభాగ పరిశోధకుడు అదే మల్లేశంకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ అదే మల్లేశం "నేషనల్ బ్యాక్ వార్డ్ క్లాస్సెస్ కమిషన్ అఫ్ ఇండియా –ఏ స్టడీ ఆన్ ఇంప్లిమెంటేషన్ అఫ్ ఇట్స్ రికమండేషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య సీహెచ్.దినేష్ కుమార్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. డాక్టర్ అదే మల్లేశంను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## వైద్యం వికటించి బాలుడి మృతి

### హాస్పిటల్ ఎదుట మృతుడి బంధువులు, నాయకుల ధర్నా
### బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి హాస్పిటల్) లో వైద్యం వికటించి 9వ తరగతి చదువుతున్న సిద్ధార్థ్ అనే బాలుడు మృతి చెందాడు. పెద్దలకు ఇచ్చే ఇంజక్షన్ ఇవ్వడం వలనే క్షణాలలో చనిపోయాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కంటాయపాలెం గ్రామానికి చెందిన దాసరోజు సిద్ధార్థ్ రెండు రోజులుగా జలుబు, జ్వరంతో బాధపడుతుంటే చికిత్స కోసం బాలాజీ హాస్పిటల్ కు కుటుంబ సభ్యులు తీసుకు వచ్చారు. దీంతో పరీక్షలు చేసి డాక్టర్ ఇంజక్షన్ ఇచ్చారు. ఇంజక్షన్ ఇచ్చిన 10నిమిషాలలో శ్వాస ఆడట్లేదంటూ కుటుంబ సభ్యుల ముందే విలవిలలాడుతూ బాలుడు ప్రాణాలు వదిలాడని అక్కడి వారు తెలిపారు. బాలుడి మృతికి కారకులైన హాస్పిటల్ యాజమాన్యంపై చర్య తీసుకుని న్యాయం చేయాలని హాస్పిటల్ ముందు డెడ్ బాడీతో కుటుంబ సభ్యుల ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ మంగాలపెల్లి శ్రీనివాస్, పాక్స్ మాజీ చైర్మన్ నకిరేకంటి కొమురయ్య, సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్ తదితరులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు హాస్పిటల్ కు భారీగా చేరుకున్నారు.

## వరంగల్ తూర్పులో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందా..?

### కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** జనవరి 29న సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుండగా అర్ధాంతంగా ఎన్నికల కోడ్ వచ్చిందని సమావేశంలో మేయర్ గుండు సుధారాణి సమావేశం ముగిస్తున్నానని ప్రకటించగానే మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వివిధ రాజకీయ పార్టీల కార్పొరేటర్లు అధికారులు వెళ్లిపోయారు. సమావేశం నుంచి బయటికి వెళ్లగానే బహిరంగంగా ప్రజా ప్రతినిధులు మీడియా సమావేశంలో మాట్లాడారు. సోమవారం వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో కార్పొరేషన్ లో గ్రీవెన్స్ సెల్ కార్యక్రమాలు నడిచాయి. రహదారులపై దిష్టిబొమ్మల దహనాలు, పాలాభిషేకాలు, ర్యాలీలు నడుస్తున్నాయి, అసలు వరంగల్ తూర్పులో ఎన్నికల కోడ్ ఉందా లేదా అర్థం కావడం లేదని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. డివిజన్ అభివృద్ధి విషయంలో నేను కౌన్సిల్ లో మాట్లాడతానని మేయర్ ను అడిగినా మాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. అసలు తూర్పులో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందా లేదా అని అధికారులు తెలియజేయాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి డిమాండ్ చేశారు.

## సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయండి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సమగ్ర సమాచారంతో బడ్జెట్ కు రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బడ్జెట్ రూపకల్పనపై బుధవారం ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని బడ్జెట్ రూపకల్పనలో పాటించాల్సిన విధి విధానాల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బడ్జెట్ రూపకల్పనలో భాగంగా జనవరి 18న సమాచారం అందజేతపై సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని అందుకు అనుగుణంగా ఆయా విభాగాలు వాస్తవ సమాచారం అందజేసి బడ్జెట్ రూపకల్పనకు సహకరించాలన్నారు. 2024-25 బడ్జెట్ సమాచారాన్ని దృష్టి లో కార్పొరేషన్ అవసరాలకు అనుగుణంగా 2025-26 ముందస్తు అంచనాలతో (రివైజ్డ్) ఆదాయ వ్యయ అంచనాలతో బడ్జెట్ కు రూపకల్పన చేయాలని అదనపు కమిషనర్ డిప్యూటీ కమిషనర్లు అన్ని విభాగాల నుంచి బడ్జెట్ సంబంధిత సమాచార సేకరణ చేసి సమన్వయంతో బడ్జెట్ ప్రతిని రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్నరాణి, రాజేశ్వర్, హెచ్ఓలు రమేష్, లక్ష్మారెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు సుపరిండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



**వరంగల్ వాయిస్, ఎనుమాముల :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం జంక్షన్ వద్ద గొర్రెకుంట నుంచి కొత్తపేట వైపు వెళ్లే లారీ ముస్త్యాలపల్లి నుంచి కాశిబుగ్గ వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ని ఢీకొట్టగా మోటార్ సైకిల్ పై వెళ్తున్న ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన సిద్దోజు సదానందం(55) అతి వేగంగా, అజాగ్రత్తగా ఢీకొట్టగింది. దీంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే అతడు మరణించాడు. మృతుడి భార్య సిద్దోజు రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎనుమాముల ఇన్ సపెక్టర్ ఏ.రాఘువేందర్ తెలిపారు.






## త్వరలో ప్రేక్షకుల ముందుకు..

గ్లామర్ తార పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్‌లో నటించిన ''మంగళవారం'' సినిమా 2023లో విడుదలై సక్సెస్ సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి 'మంగళవారం' సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం–2కు రంగం సిద్ధం చేశారు మేకర్స్. డైరెక్టర్ అజయ్ భూపతి ఇప్పటికే ఈ సినిమా స్క్రిప్ట్ ని పూర్తి చేశారట. త్వరలోనే పట్టాలెక్కించనున్నారట. అయితే ఈ సినిమా 'మంగళవారం' సినిమాకి సీక్వెల్ కాదట ప్రీక్వెల్ అని తెలుస్తోంది. ఈ సినిమా బజ్ ని దృష్టిలో పెట్టుకొని ఓ బాలీవుడ్ నిర్మాణ సంస్థ కూడా మేకింగ్ లో భాగస్వామ్యం అయ్యిందట.సినిమా థియేటర్లు ఇక మంగళవారం కథ విషయానికొస్తే.. మహాలక్ష్మీపురంలో మంగళవారం రోజు ఇద్దరు ఇద్దరు ప్రాణాలు కోల్పోతూ వుంటారు. అలా పోయినవాళ్ల గురించి ఆ ఊరి గోడ మీద వాళ్ళకి అక్రమ సంబంధాలు ఉన్నాయని ఎవరో రాస్తూ వుంటారు, అందుకే వాళ్ళు ఆత్మహత్య చేసుకుంటున్నారని గ్రామ ప్రజలు కూడా నమ్ముతూ వుంటారు. కానీ ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఎస్సై (నందితా శ్వేత) మాత్రం అవి ఆత్మ హత్యలు అంటే నమ్మదు, అందుకని వాళ్ళకి పోస్ట్ మార్టం చేయించాలని అంటుంది. కానీ ఆ ఊరి జమీందారు ప్రకాశం జమీందారు ప్రకాశంబాబు (చైతన్య కృష్ణ) పోస్ట్ మార్టంకి ఒప్పుకోడు. రెండో సారి ఇద్దరూ చనిపోయినప్పుడు ఎస్.ఐ ఆ శవాలని పోస్ట్ మార్టంకి పంపిస్తుంది, ఆ రిపోర్ట్ కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఇదిలా ఉండగా ఆ ఊరి ప్రజలు జట్లు జట్లుగా చీలిపోయి ఎవరు ఇలా గోడమీద రాస్తున్నారు, ఎవరు హత్యలు చేయిస్తున్నారో తెలుసుకుందామని రాత్రిపూట గస్తీ తిరుగుతూ వుంటారు. ఇంతకూ ఆ గోడ మీద రాస్తున్నది ఎవరు? ఎందుకు మంగళవారమే ఆ హత్యలు జరుగుతున్నాయి? ఆ ఊరి నుండి వెలివేయబడిన శైలూ (పాయల్ రాజపుత్) కి ఈ హత్యలకు సంబంధం ఏమైనా ఉందా? జమీందారు దేవుడిని నమ్మడు, కానీ అతని భార్య (దివ్యా పిళ్ళై) ఆ వూర్లో అమ్మవారి జాతరకు అయ్యే ఖర్చు ఇస్తూ ఉంటుంది, ఆమె పాత్ర ఏంటి? శైలు చిన్నప్పటి స్నేహితుడు రవి చనిపోయాడా, బతికున్నాడా? అసలు ఈ మిస్టరీ ఏంటి అనేది 'మంగళవారం' కథ.



## కొంపముంచుతున్న ఏఐ

### మాధవన్‌కు అనుష్క ఫోన్

వాడకం విరివిగా పెరిగిన క్రమంలో ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే పలువురు నేరగాళ్ల తమ కార్యక్రమాలను చకచకా చేసుకుంటూ పోతున్నారు. మరోవైపు సినీ, క్రికెట్ తారల అభిమానులు కూడా తమకు నచ్చిన విధంగా వీడియోలను క్రియేట్ చేస్తున్నారు. దీంతో సాధారణ ప్రజలే కాదు, బడా సెలబ్రిటీలు కూడా ఏది నిజమో, ఏది అబద్ధమో తేల్చుకోలేకపోతున్నారు. తాజాగా నటుడు మాధవన్ తనకు ఎదురైనా అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. మాధవన్ మాట్లాడుతూ.. 'ఏఐ వల్ల నేను కూడా మోసపోయాను. గతంలో సోషల్‌మీడియాలో నేనొక వీడియో చూశాను. ఫుట్ బాల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో... మన క్రికెటర్ కోహ్లీని ప్రశంసలతో ముంచెత్తున్న వీడియో అది. కోహ్లీ అంటే తనకెంత ఇష్టమో.. ఆయన నాయకత్వ లక్షణాలను పొగుడుతూ రొనాల్డో మాట్లాడారు. అది నాకెంతో నచ్చింది. వెంటనే దానిని షేర్ చేయాలనిపించి ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నా. కొంతసేపటికి అనుష్క శర్మ నుండి నాకు మెసేజ్ వచ్చింది. అది రియల్ వీడియో కాదని.. ఫేక్ అని.. ఏఐతో దానిని సృష్టించారని ఆమె తెలిపింది. ఆ నిమిషం నాకు కాస్త ఇబ్బందిగా అనిపించింది. టెక్నాలజీ గురించి అవగాహన ఉన్న నేను కూడా ఏఐ వీడియోను గుర్తించలేకపోయాను. కాబట్టి టెక్నాలజీ వల్ల కూడా ఇలాంటి సమస్యలు తలెత్తుతాయని అర్థమైంది. సోషల్‌మీడియాలో వచ్చే ఏదైనా సందేశాన్ని షేర్ చేయాలంటే అది నిజమేనా? కాదా? అని చెక్ చేసుకోవాల్సిన అవసరం ఉంది'' అని అన్నారు. అలాగే ఆయన తన సినిమా అనుభవాల గురించి మాట్లాడుతూ.. ''మరికొన్ని గంటల్లో నా సినిమా ప్రేక్షకుల ముందుకురానుందంటే భయాందోళనకు గురవుతాను. నిజం చెప్పాలంటే నా కెరీర్‌లో రెండే క్షణాలు తెగేంత ఉత్కంఠ కలిగిస్తాయి.



## హాలీవుడ్‌లోనూ రచ్చ చేస్తున్న పుష్ప-2

'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయులు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు.

## పెళ్లైన రెండు నెలలకే ..

హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది.కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు.అయితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. మరి విమర్శకుల చేస్తోన్న ట్రోల్స్‌పై కీర్తి ఎలా స్పందిస్తుందో చూడాలి.



# తమిళ్ అమ్మడి తైతక్కలు..!

## మతితప్పి రైలులో హల్చల్..!!

- లాప్ టాప్ కిందేసి విచిత్ర విన్యాసాలు
- బోగీ ల్లోని ప్రయాణికుల గుండెల్లో రైళ్లు
- టికెట్ కలెక్టర్ పై దాడి
- అదుపునకు ఖాకీల విఫలయత్నం..
- పరుగెత్తే గాడీలో కళ్లకు కట్టే సినిమాటిక్ సీన్
- ఇంటర్సిటీ సూపర్ ఫాస్ట్ లో జరిగిన యధార్థ ఘటన



ఆ రైలు...!
ఎప్పటిలాగే...!!
సికింద్రాబాద్ – గుంటూరు మధ్య పరుగులు పెట్టేందుకు రెడీ అయింది...!!!
ప్రయాణీకుల హడావుడి మధ్య సోమవారం నిర్దేశించిన సమయం కంటే 16 నిమిషాలు ఆలస్యంగానే సికింద్రాబాద్ నుంచి బయలుదేరింది ఈ సూపర్ ఫాస్ట్ రైలు నెంబరు 12706. ఆ తరువాతే షురూ అయింది అసలు ఘటన.. ప్రత్యక్ష సాక్షులు.. ప్రయాణీకులు.. పోలీసుల సమాచారం మేరకు ఈ సినీ ఫక్కీ పూర్వాపరాల్లోకి వెళ్లితే పలు ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి..
ఈ రైలు ఇంజిన్ నుంచి మూడో బోగీ '201821/C'. ఇది 'జనరల్ ' కావడంతో జనం రద్దీ బాగానే వుంది. ఉన్నట్టుండి కంపార్ట్మెంట్ లో ఒక్కసారిగా అలజడి.. ఓ మహిళ లేచి తాను 'తమిళ్ అమ్మడు' గా చెప్పుకుంటూ చిత్ర విచిత్ర విన్యాసాలకు శ్రీకారం చుట్టింది. తొలుత ప్రయాణీకులెవరు పెద్దగా పట్టించుకోలేదు. దీంతో సదరు తమిళ అమ్మాయి వ్యక్తిగత దూషణల పర్వానికి శ్రీకారం చుట్టడం ఆ బోగీలోని ఎవరికీ మింగుడు పడలేదు. ఒక్కొక్కరుగా అక్కడి నుంచి తప్పుకొని పక్క కంపార్ట్మెంట్ లోకి తరలిపోయారు. అయితే, ఈ రైలు ఉదయం 10 గంటలకల్లా కాజీపేట చేరుకుని వరంగల్ దిశగా పరుగులు పెడుతోంది. అప్పటికే ఆ బోగీలో ఉన్న రిటైర్డ్ పోలీసు అధికారి ఆమెను సముదాయించేందుకు యత్నించి విఫలమయ్యారు. ఆయన చేసేదేం లేక తన సీటు వదలి వేరే సీటులోకి మారిపోయారు. అయినా సదరు తమిళ అమ్మాయి విడిచిపెట్టకుండా పోలీస్..పోలీస్.. అంటూ వ్యంగ భాషతో ఆయనను మాటలతో హింసించడం నచ్చని తోటి ప్రయాణీకులు అమెకు అడ్డుపడ్డారు. అంతే... ఆమె విశ్వరూపం చేపట్టడంతో అక్కడే ఉన్న మహిళా ప్రయాణీకులు సైతం తమ పిల్లలతో సీట్లు వదలి బోగీలో పరుగులు పెట్టి ..అటూ ఇటుగా పారిపోయారు.

### మూడు భాషల్లో..

తమిళమ్మాయి మతి తప్పి వ్యవహరిస్తున్నదని అందరూ అనుకుంటున్న తరుణంలో ఒక్క సారిగా.. ఇంగ్లీష్.. తెలుగు.. తమిళ్ ఇలా మూడు భాషల్లో అనర్గళంగా మాట్లాడుతూ అక్కడున్న ప్రతి ఒక్కరిపై విరుచుకు పడింది. తన వద్ద ఉన్న లాప్ టాప్ ను బోగీలో కిందేసి తొక్కుతూ.. దానిపై నృత్యాలు చేయడం అందరికీ విస్మయం కలిగించింది. అంతటితో సరిపెట్టకపోగా.. తన వద్ద ఉన్న పెన్నుతో తోటివారి భుజాలపై పొడవడం.. తలలపై ఒక్కసారిగా చేతులతో తడుతూ ప్రయాణికులను భయబ్రాంతులకు గురిచేయడాన్ని ఎవరూ మరువలేకపోతున్నారు.

### ఇటు ఆర్పీఎఫ్..అటు రాష్ట్ర పోలీస్..

తమిళ అమ్మాయి చేష్టలు మితిమీరిపోవడం.. అంతకంతకూ శృతిమించి రాగాన పడడంతో ప్రయాణికుల్లో కొందరు రైల్వే.. సివిల్ పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే నడుస్తున్న రైలులోనే రంగంలోకి దిగి జాయింట్ ఆపరేషన్ చేపట్టడమే కాకుండా, తమిళ్ అమ్మడి అల్లరికి పగ్గాలు వేసేందుకు విఫలయత్నం చేశారు. ఆమె మాత్రం ఎలాంటి జంకు లేకుండా ఖాకీలనే బెదిరించి రైలు కిటికీల నుంచి దూకుతా.. అంటూ నానా యాగీ చేయడం విశేషం.

### మానుకోటలో నిలదీత..

మహబూబాబాద్ నుంచి డోర్నకల్.. ఖమ్మం వంటి ప్రధాన రైల్వే స్టేషన్ లలో ఖాకీలను ఉన్నతాధికారులు అలర్ట్ చేయడం ఆసక్తికరంగా మారింది. అయినా ప్రయాణీకుల భయాందోళనలు తగ్గించలేకపోగా.. కనీసం ఆమె తిట్లు.. శాపనార్థాలు.. వ్యక్తిగత హింస, దౌర్జన్యాలను నిలువరించలేకపోయారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ కు ఇంటర్సిటీ రైలు ఉదయం 11.09 నిమిషాలకు చేరుకోగానే.. ముగ్గురు మగ పోలీసులు తమిళ్ అమ్మడు హల్చల్ చేస్తున్న బోగీలోకి ప్రవేశించి ఆమెను నిలదీశారు. ప్రయాణీకుల వాగ్మూలం తీసుకుని ఆమెను అదుపుచేసేందుకు యత్నించి చేతులెత్తేశారు. ఆమె ఆంగ్ల..తమిళ్ భాషల తిట్లను తట్టుకోలేకపోయారు. పైగా ఒక్క మహిళా పోలీసు కూడా వాళ్ళ బృందంలో లేకపోవడంతో అర్థాంతరంగా రైలు దిగి దండం పెట్టడం విమర్శలకు తావిచ్చింది. ఇంకేం.. ఇక ఆమె పైత్యం మరింత పెరిగింది. తోటి ప్రయాణీకుడు అని కూడా చూడకుండా ఉమ్మివేయడం.. కొట్టడం మొదలు పెట్టడంతో అందరిలో ఆందోళన కనిపించింది.

### సీనియర్ అధికారుల రంగప్రవేశం..

ఇక రైలు డోర్నకల్ చేరే వరకు ఏం చేయలేని దుస్థితి.. దీంతో డోర్నకల్ కు రైలు 11.33 గంటలకు చేరుకోగానే సీనియర్ అధికారులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. వారు లోపలి పరిస్థితిని సమీక్షించి రైల్వే ఉన్నతాధికారులకు సీరియస్ సమాచారం ఇచ్చి అందరినీ అలెర్ట్ చేశారు. దీని వల్ల అటు మానుకోట.. ఇటు డోర్నకల్ స్టేషన్ లలో కేవలం ఒక్క నిముషం ఆగాల్సిన ఇంటర్సిటి రైలు 5 నిమిషాల చొప్పున అదనంగా ఈ రెండు స్టేషన్లలో నిలిచి పోయింది.

### పాపం టికెట్ కలెక్టర్...

అసలు ఈ మతిస్థిమితం లేని అమ్మడికి ప్రయాణించేందుకు టికెట్ ఉందో.. లేదో.. చెక్ చేసేందుకు వచ్చిన రైల్వే టికెట్ కలెక్టర్ ను ముప్పతిప్పలు పెట్టడం అందరికీ నవ్వు తెప్పించింది. మంచి కోటు వేసుకుని ఫుల్ డ్రెస్ లో ఉన్న ఆయన షర్ట్ పట్టి వదలిపెట్టకుండా గుంజుతూ హడలెత్తించడం గమనార్హం. పాపం..సదరు టికెట్ కలెక్టర్ తన కోటు ను ఆ అమ్మాయి చేతుల్లోనుంచి విడిపించుకునేందుకే నానా తంటాలు పడి...బతుకు జీవుడా ..అంటూ పలాయనం చిత్తగించాల్సి వచ్చింది.

### ఖమ్మంలో హైటెన్షన్.

ఖమ్మంకు రైలు మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు చేరుకోగానే...పకడ్బందీగా ప్రయాణీకుల రూపంలో రంగంలోకి దిగిన మహిళా పోలీసులు.. సివిల్..రైల్వే పోలీసులు బోగీని ఒకవైపు ప్రయాణీకులు రాకుండా బ్లాక్ చేసి.. తమిళ అమ్మాయిని పట్టుకోవడం పెద్ద ఎత్తున గందరగోళానికి దారి తీసింది. ఆమె అదుపులోకి రాకపోగా మహిళా పోలీసు ఉన్నతాధికారితో పాటు యూనిఫాం, మఫ్టీ మహిళా పోలీసులు ఆరుగురు ఉన్నా ఆమెను బంధించలేకపోవడం 10 నిమిషాలు రైల్వే స్టేషన్ లో గందరగోళం సృష్టించింది. బోగీలో పరుగెత్తి తప్పించుకోవడం..సివిల్..రైల్వే పోలీసుల మధ్య వాగ్వాదంకు కేంద్ర బిందువుగా మారింది. ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుని తమిళ అమ్మడిని వదలివేయడంతో ఖాళీగానే ఆ బోగీ ఖమ్మం నుంచి గుంటూరు వైపు పరుగులు పెట్టడం రసవత్తర చర్చకు దారితీసింది. ప్రయాణీకులకు ఇబ్బందిగా మారి అందరినీ హడలెత్తించిన ఆ మతిస్థిమితం లేని మూడు భాషల హింసోన్మాది విజయవాడ – గుంటూరు మధ్య ఎక్కడికి చేరిందో రైల్వే అధికారులకే ఎరుక...!

- (సామల సూర్యప్రకాశ్, సీనియర్ జర్నలిస్ట్)

# సుదీర్ఘ పోరాటానికి ఫలితం లభించింది

- మాదిగ ఉపకులాల కల సాకారమైంది
- అసమానతలను సరి చేయడమే వర్గీకరణ ముఖ్య ఉద్దేశం
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతోపాటు షెడ్యూల్ కులాలను ఏ, బీ, సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ఉపకులాల పక్షాన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు, రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలు కావాలని అన్ని వర్గాలకు అందాలని గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దండోరా ఉద్యమం జరిగిందని గుర్తు చేశారు. ఈ ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో పాటు సమాజమంతా సంఘీభావం తెలిపిందన్నారు. గత 30 సంవత్సరాలుగా అన్ని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినా కొన్ని న్యాయపరమైన సమస్యలతో వర్గీకరణ కాలేదన్నారు. 2024 ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు ఇచ్చిందని, ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం రాజ్యాంగానికి లోబడి వర్గీకరణ చేపట్టవచ్చని వెల్లడించిందని తెలిపారు. తీర్పు వెలువడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి కేబినెట్ సబ్ కమిటీని వేసి, దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ఏకసభ్య కమిషన్ వేశారన్నారు. ఏకసభ్య కమిషన్ నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి ఆమోదించి నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించడమే కాకుండా ఎస్సీ వర్గీకరణకు పూర్తి మద్దతు తెలిపారని కడియం శ్రీహరి అన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి నిన్న ఫలితం లభించిందని, మాదిగ ఉపకులాల కల సాకారమైందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# సంపన్నులకు దోచి పెట్టే బడ్జెట్

**ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా ఆల్ ట్రేడ్ యూనియన్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నార రమేష్, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, ఏఐసీటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్రా ప్రతాప్, ఏఐసీసీటీయూ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు, కర్షకులకు, ప్రజలకు వ్యతిరేకంగా ఉందన్నారు. సంపన్న వర్గాలకు, పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదిగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థమవుతుందన్నారు. దేశ సంపదనంతా దోసి పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసి కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పేదరికం, నిరుద్యోగం, సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజలు, ప్రతి ఒక్కరూ ఈ బడ్జెట్ ను వ్యతిరేకించాలని కోరారు. కార్మిక వర్గాన్ని నట్టేట ముంచుతూ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ మతం మీద ఆర్థిక దివాలా కోరు తనానికి నిదర్శనమని అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం చేసిందన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా తెలంగాణకు రావాల్సిన నిధులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. తక్షణమే కార్మిక, కర్షక వ్యతిరేకమైన బడ్జెట్ ను ఉపసంహరించుకోవాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మాలోత్ సాగర్, ఏఐటీసీయూ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు, జాన్ పాల్ రైస్ సంఘం నాయకులు బాలరాజు, ఐటం నగేష్, ఎగ్గ్ని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, అంకటి శ్యాము, రాఘవరెడ్డి, పద్మ, యాదగిరి, కైలాసం తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com